# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

08 శనివారం, జూన్ 2024 పేజీలు: 08


## రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు రాజీనామా



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: గడచిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా అలాగే వైసిపి అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,వైసిపి పార్టీ ఓటమి నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు వైసిపి ప్రభుత్వ హయాంలో వారికి ఇచ్చిన పదవులకు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాపరెడ్డి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, క్రిష్టబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి, నరసింహారావు, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవి, ఆరె కటిక కార్పొరేషన్ డైరెక్టర్ ఉమా మహేశ్వరి, నాటక కళా అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బండారు నాగలక్ష్మి, సూర్యనారాయణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమపై నమ్మకం నుంచి వైసీపీ ప్రభుత్వ వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్రవ్యాప్తంగా వెసిపి ఓటమి చవి చూసిన నేపథ్యంలో వివిధ శాఖలకు రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## భారీ వర్షం.. రోడ్లు జలమయం



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలో కురిసిన భారీ వర్షానికి వీధులు, రోడ్లు, జలమయమయ్యాయి. వర్షానికి రోడ్డుపై మోకాలి లోతులో నీళ్ళు ప్రవహించాయి. దీంతో రోడ్లపై వెళ్లే ప్రజలు మరియు వాహనదారులు ఎంతగానో ఇబ్బంది పడ్డారు. డ్రైనేజ్ లో నీళ్ల ప్రవాహం సరిగా ప్రవహించక నీళ్లన్నీ రోడ్డుపై నిలబడ్డాయి. తోపుడు బండ్లపై పండ్ల విక్రయదారులు, పూల వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. మరో రెండురోజులు ఇలాగే వర్షాలు కురిస్తే పట్టణ పరిస్థితి ఎలా ఉంటుందో అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని డ్రైనేజీలలోను, మురికి కాలువలలోనూ పేరుకుపోయిన చెత్తను తీసి నీళ్లు రోడ్లపైకి రాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై వర్షం నీరు రావడానికి గల కారణాలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రయత్నం చేయాలని ఇకపై నీళ్లు రోడ్లపైకి రాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అమాత్యయోగం ఎవరిని వరించేనో..!

### రేసులో కడప, మైదుకూరు ఎమ్మెల్యేలు

### మహిళా కోటాలో ఎమ్మెల్యే మాధవికే అవకాశం

### అన్నమయ్య జిల్లాలో ఎమ్మెల్యేలు నల్లారి, అరవ శ్రీధర్









కడప. మేజర్‌న్యూస్ : కడప ఉమ్మడి జిల్లాల్లో కేబినెట్ బెర్త్ ఎవరిదనే అంశంపై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. కడప జిల్లాలో ముగ్గురు, అన్నమయ్య జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేల్లో జిల్లాకు ఒకరికి చొప్పున మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వీరిలో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలతోపాటు, కూటమి తరుపున పోటీ చేసి గెలిచిన అభ్యర్థులూ ఉన్నారు. వీరిలో ఎవరి ప్రాధాన్యతలు వారికి ఉన్నప్పటికీ ఎవరిని అమాత్యయోగం వరించనున్నదనేది ఆసక్తిగా మారింది. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి కడప జిల్లా చరిత్రలోనే ఎన్నడూ ఎరగని విధంగా ఎనిమిది మంది ఎమ్మెల్యే పదవులు ప్రతిపక్ష కూటమికి దక్కడం సర్వత్రా చర్చ నీయాంశమైంది. కడప, అన్నమయ్య జిల్లాల పరంగా గమనిస్తే కడప జిల్లాలో పులివెందుల, బద్వేల్, అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, తంబళ్లపల్లి మినహా మిగిలిన తొమ్మిది స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలిచారు. ఈనెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో కూటమి తరుపున కడప, మైదుకూరు, జమ్మలమడుగు, అన్నమయ్య జిల్లాలో పీలేరు, రైల్వేకోడూరు అభ్యర్థుల్లో ఒకరికి అమాత్యయోగం దక్కే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. కడప అసెంబ్లీ చరిత్రను ఓసారి పరిశీలిస్తే 1983 నుంచి నేటి వరకు కడప అసెంబ్లీ అభ్యర్థిగా గెలిచిన వారికి మంత్రి పదవులు దక్కడం ఆనవాయితీగా వస్తోంది. కందుల కుటుంబానికి చెందిన ఎస్.రామమునిరెడ్డి దగ్గర నుంచి సి.రామచంద్రయ్య, ఖలీల్‌బాషా, అహ్మదుల్లా, ఎస్.బి.అంజాద్‌బాషా వరుసగా కీలక పదవులను అలంకరించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కడప అసెంబ్లీ అభ్యర్థిగా గెలిచిన ఆర్.మాధవిరెడ్డికి మంత్రి పదవి వరించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మహిళా అభ్యర్థి కావడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ముందుకు వెళ్తున్న మాధవికి ప్రజల మన్నన మెండుగా ఉంది. పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి అధిష్టానం దగ్గర పరపతి కలిగి ఉండడంతో మాధవికి తప్పకుండా మంత్రి పదవి దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పవచ్చు. మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ బిసి కార్డును కలిగి ఉండటం, పార్టీ సీనియర్లతో సంబంధాలను కలిగి ఉన్న కారణాల రీత్యా ఆయనకూ మంత్రి పదవి వరించే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది. కూటమి తరుపున జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి బిజెపి నుంచి పోటీ చేసి గెలిచిన మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అన్నమయ్య జిల్లాలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి వరించే అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పవచ్చు. ఆయనతోపాటు రైల్వేకోడూరు అసెంబ్లీ స్థానానికి కూటమిలో భాగంగా జనసేన తరుపున బరిలో దిగిన అరవ శ్రీధర్‌కు జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ మంత్రి పదవికి కట్టబట్టే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యంగా అరవ శ్రీధర్ ఎస్సీ అభ్యర్థి కావడం, రాయలసీమలోని 52 అసెంబ్లీ స్థానాల్లో జనసేనకు ఏకైక ఎమ్మెల్యే అభ్యర్థి కావడం వంటి అర్హత, కారణాల రీత్యా ఆయనకు మంత్రి యోగ్యం వరించే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళపల్లె నియోజకవర్గం పెద్దతిప్ప సముద్రంలో శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో యన్డియే కూటమి విజయోత్సవ సంబరాలు భారీ కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలకు పంచపెట్టారు.అనంతరం అయన మాట్లాడుతూ మా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్,యన్డియే కలయికతో రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వ సహకారంతో తంబళపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందని అన్నారు.గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం రాజధాని లేని రాష్ట్రము చేసారని తెలిపారు.నా ఓటమి కోసం కొంత మంది నియోజకవర్గంలో టీడీపీ ఓటమికి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలే పాత్రధారులున్నారు.పలు మండలాల్లో క్రాస్ వోటింగ్ కి పాల్పడే తెదేపా ఓటమికి కారకులయ్యారన్నారు.తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్ర రెడ్డి ఓటమికి గురైతే శంకర్ యాదవ్ కి తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జిస్తారని నెపంతో ఇలా చేశారని విమర్శించారు..ఓటమి తర్వాత నియోజకవర్గాన్ని వదిలి వెళ్తానని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని ఎవరు నమ్మవద్దని అన్ని వేళల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని,నా ప్రజలు నాపై నమ్మకంతో 84 వేల పైచిలుకు ఓట్లు వేసి ఆదరించారని వారం దరికీ నేను ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. అనంతరం బీ.కొత్తకోట



మండలంలోని గట్టు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుణాలలో దాసరిపల్లి జయచంద్రారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి పాల్గొని స్వామివారి దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి, టీడీపీ, జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జెడ్పీ చైర్మన్ పదవికి ఆకేపాటి రాజీనామా



కడప కలెక్టరేట్,మేజర్‌న్యూస్: తాజాగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో రాజంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి.. తన జెడ్పి చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.ఇప్పటి వరకు కడప ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ గా పని చేసిన ఆకేపాటి అమర నాథరెడ్డి.. రాజంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో శుక్రవారం వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి విజయరామరా జును కలిసి తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల ప్రారంభం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్.07 ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం పంచాయతీ కొత్త మాధవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రధాన పాఠశాలలో 2024-25 సంవత్సరానికి కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల ప్రారంభిస్తున్నట్లు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి తెలిపారు. తమ ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆమె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ అన్ని వసతులతో కొత్త మాదవరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ఈ ఏడాది కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల ప్రారంభిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. పేద విద్యార్థులకు అందుబాటులో ప్రభుత్వము ఈ కళాశాల ప్రారంభిస్తుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులతో విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎంపీసీ, సీఈసీ గ్రూపులు ఉంటాయని అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. పేద విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే అవసరం లేకుండా సమీప ప్రభుత్వ పాఠశాలల్లోనే జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసి బోధన నిర్వహించే ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిందన్నారు. పదవ తరగతి పరీక్షల్లో కొత్త మాధవరం పాఠశాల మంచి ఉత్తీర్ణత ఫలితాలను సంపాదించుకోవడం శుభసూచకమన్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు విద్యార్థినిలు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థుల యొక్క బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాల లోనే చేర్పించి ప్రభుత్వము అందించే ఫలితాలను దక్కించుకోవాలన్నారు. కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని త్వరగా తమ పిల్లలను కళాశాలలో చేర్పించాలని గ్రామస్తులను ఈ సందర్భంగా కోరడం జరిగింది.

## 'హందో హమారే బారా' సినిమా ప్రదర్శనపై కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు



కడప కల్చరల్ మేజర్ న్యూస్: ఇస్లాంకు, పవిత్రమైన ఖురాన్ కు వ్యతిరేకంగా నిర్మించిన "హం దో - హమారే బారా" అనే హిందీ సినిమాను వెంటనే ప్రదర్శించకుండా నిషేధించాలని వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు శుక్రవారం కలెక్టర్ విజయరామరాజు, జిల్లా అదనపు ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్లాం సంప్రదాయం, సంస్కృతి ముస్లింలు, ముస్లిం మహిళల నిబద్ధత, వారి వ్యక్తిగత జీవితాలను వక్రీకరిస్తూ అన్ను కపూర్ అనే దర్శకనిర్మాత సదరు హిందీ సినిమాను నిర్మించి ముస్లింల మనోభావాలను తీవ్రంగా గాయ పరిచినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా దైవ గ్రంథమైన పవిత్ర ఖురాన్ లోని సూర బకరాను వక్రీకరిస్తూ ట్రైలర్ విడుదల చేశారని ఆరోపించారు. శుక్రవారం రోజున సినిమా విడుదల కానున్న దృష్ట్యా కడప జిల్లాలో ఈ చిత్ర ప్రదర్శన నిలిపివేయాలని కోరారు. ఈ ట్రైలర్లో ఇస్లాం, ఖురాన్‌కు వ్యతిరేకంగా సినిమా చూపిం చారనివిమర్శించారు. ముస్లిం మహిళలను కించపరుస్తూ, ఇస్లాం సంప్రదాయాన్ని అవహేళన చేస్తూ ఇష్టం వచ్చిన రీతిన ఆర్ఎస్ఎస్ భావజాలంతో సదరు చిత్రాన్ని నిర్మించారని ఆరోపించారు. అందు వల్ల భారతీయ సినిమాటోగ్రఫీ చట్టం కింద ఈ సినిమాను నిషేధించాలని డిమాండ్ చేశారు. సదరు చిత్ర నిర్మాత, దర్శకులు నటీనటులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ప్రజాస్వామ్య యుతంగా సదరు సినిమాను నిషేధించే వరకు ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు పిర్యాదు చేసిన వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు..వి ఎస్ అమీర్ బాబు ,ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అలీ ఖాన్, ప్రముఖ సంఘ సేవకుడు సలావుద్దీన్, జేఏసీ జిల్లా కన్వీనర్ బాబు భాయ్, మత గురువు అబ్దుల్ రెహమాన్, ఏ మైనార్టీ ఫోరం రైట్స్ నేత దస్తగిరి తదితరులు పాల్గొన్నారు

## రేపు భారత ప్రధానిగా మూడోసారి ప్రమాణం చేయనున్న మోడీ

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవికుమార్



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్డీఏ పక్షనేతగా మూడవసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయు శుభ సందర్భంగా నరేంద్ర మోదీకి మదనపల్లె బీజేపీ పట్టణ అధ్యక్షుడు బర్నేపల్లె రవి కుమార్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ కృషి, అవినీతి రహిత పాలన వల్లే తిరిగి అయన అధికారంలోకి రావడం జరిగిం దన్నారు. సబ్ క సాత్ - సబ్ కా విశ్వాస్ నినాదంతో ప్రజలు ఇంతటి చరిత్రాత్మక తీర్పు ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల విజయాలను సామాన్య ప్రజలకు చేరవేసి వారి విశ్వాసాన్ని పొందామని పేర్కొన్నారు.మూడవసారి అధికారంలోకి అడుగు పెడుతున్నది అనుభవించడానికి కాదని,దేశాన్ని అభివృద్ధి చేయడానికేనన్నారు. రానున్న ఐదేళ్లలో భారత్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని,ఇదే సందర్భంగా కాంగ్రెస్ నుంచి దేశాన్ని కాపాడేందుకు పార్టీ కార్యకర్తలు ఏకం కావాలని పిలుపునిచ్చారు.పదవులు అనుభవించడానికి బీజేపీ మూడోసారి అధికారంలోకి రావాలని కోరడం లేదు.బీజేపీ నాయకుల సొంత ఇంటి కోసమే ఆలోచించి ఉంటే దేశంలోని కోట్లాది మంది పేదల కోసం ఇళ్లు కట్టేవాళ్లం కాదని,కోట్లాది మంది పిల్లల సంక్షేమం,భవిష్యత్తు కోసమే బతుకుతున్న పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం మహిళలు,వెనుకబడిన వర్గాలపై శ్రద్ధ చూపిందని,ఇంతకు ముందు వారి గురించి ఎవరూ ఆలోచించలేదని తెలిపారు.అత్యాచారం వంటి తీవ్రమైన నేరాలకు మరణశిక్షలను నిర్ణయించామని, మరుగుదొడ్డి సమస్య గురించి ఎర్రకోటపై మాట్లాడిన మొదటి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు,కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## నెల్లూరు ఎమ్మెల్యే నారాయణకు శుభాకాంక్షలు తెలిపిన కొంకుల రాంబాబు





బద్వేలు మేజర్ న్యూస్: నెల్లూరు అర్బన్ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ కు బద్వేలు పట్టణ టిడిపి సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి తమ అభినందనలు తెలియజేశారు. శాలువా పూలమాలతో ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా కొంకుల రాంబాబు మాట్లాడుతూ నెల్లూరు 30 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేటి సార్వత్రిక ఎన్నికల్లో 72వేల 489 ఓట్ల మెజారిటీ తో ఎమ్మెల్యేగా పొంగూరు నారాయణను గెలిపించడం సంతోషకరమన్నారు. చంద్రబాబు పాలనలో ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ, శ్రీరాములు, కేశవ,హరిహరరావు, నాని పాల్గొన్నారు.

## తెదేపా అభిమానుల పాదయాత్ర



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్: కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పుత్తా చైతన్యరెడ్డి ఎన్నికల్లో ఘన విజయం సాధించడంతో కొండూరుకు చెందిన నాయకులు, అభిమానులు తమ మొక్కును తీర్చుకునేందుకు గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. పుత్తా చైతన్య రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్రకు సంఘీభావంగా మండల టిడిపి అధ్యక్షుడు ఎస్పీ గంగిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కిషోర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్న

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రజా తీర్పును గౌరవిస్తూ, రాజకీయాలలో గెలుపోటములు సర్వసాధారణమని అందుకు తాను ఓటర్లను నిందించటం తగదని, తన సమీప ప్రత్యక్ష ఎన్డీఏ కూటమి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డికి గెలుపునకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శుక్రవారం వైసిపి కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఎన్నికలు నేపథ్యంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన హామీలు అన్ని నెరవేర్చాలని కోరుకుంటున్నట్లు, రానున్న ఐదు సంవత్సరాలలో టిడిపి చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ఆయన అన్నారు. ఇకపోతే ఒక సంవత్సరం పాటు తను టిడిపి ప్రభుత్వాన్ని కానీ ఇక్కడి టిడిపి నాయకులను కానీ విమర్శించను అని, అనంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించి ప్రశ్నిస్తానన్నారు? తనకు ఓట్లు వేసిన 83 వేల మంది ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన దశాబ్ద కాలంలో ఇక్కడి వ్యాపారస్తులకు ఉద్యోగులకు సహకరిస్తూ వారిని గౌరవించానని ఎక్కడ ఎవరిని ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని అన్నారు. అటు రాష్ట్రంలోనూ ఇటు నియోజకవర్గంలోనూ శాంతిభద్రతలు కాపాడాల్సిన ఆవశ్యకత పోలీసులకు ఎంతైనా ఉందని గుర్తు చేశారు. సమావేశంలో వైసిపి నాయకులు రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహా రెడ్డి, నాలుగో వర్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజారంజకమైన పాలనే కూటమి లక్ష్యం

### టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్




మదనపల్లె,మేజర్ న్యూస్ : త్వరలోనే మదనపల్లె జిల్లా కలసాకారమవుతుంది, మదనపల్లె జిల్లా కోసం ప్రతిపక్ష హెూదాలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని అమలుపరుస్తామని,చంద్రబాబు సీఎంగా భాద్యతలు చేపట్టకనే కొంతమంది మేము పోరాటం చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా వుందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12న అంగరంగ వైభవంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం వుంటున్నారు.ఈ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటు నుండి పెద్దసంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లడం జరుగుతుందని,మదనపల్లె నుంచి షాజహాన్ బాషా నేతృత్వంలో తాము వెళ్తామని వెల్లడించారు.మదనపల్లె నియోజకవర్గంలో షాజహాన్ బాషా ఆద్వర్యంలో ఇచ్చిన హామీలు నెరవేర్చుడానికి ప్రణాళిక బద్దంగా వ్యవహరిస్తామని,మదనపల్లె నుండి నిమ్మనపల్లె,రామసముద్రం డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. సంస్కారానికి పవన్ కళ్యాణ్ ఓ రోల్ మోడల్ అని ఆయన వినయ,విధేయతలు ముందు మిగిలిన వారు దిగదుడుపేనని కొనియాడారు.ఎన్.డి.ఎ కూటమి గెలిచిన తరువాత పవన్ కళ్యాణ్ కార్యాలయానికి చంద్రబాబునాయుడు వెళ్ళిన సమయంలో,డిల్లీలో ఎన్.డి.ఎ మీటింగ్ జరిగిన సమయంలో, తన అన్న వదినలు,మెగా కుటుంబం దీవెనలు తీసుకున్న సమయంలో ఆయన ప్రవర్తన తీరు సంస్కారానికి నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలో మార్పు వస్తుందని ఆశించిన వైసిపి నాయకులకు నిరాశే మిగిలిందన్నారు.టిడిపికి ప్రజలు ఇచ్చిన తీర్పు తిరుగులేనిదని ఇది మనకు ఎంతో ఆత్మవిశ్వాసం నింపిందనన్నారు.అయితే వైసిపికి వచ్చిన ఓట్లు కూడా అంచనా వేయాలని,వారికి 40 శాతం ఓట్లు లభించాయనే విషయాన్ని గుర్తించాలని,అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే ప్రజలలో వుండాలని కోరారు.2019 ఎన్నికలలో టిడిపి ఎంత ఓటు శాతం వచ్చిందో ఇప్పుడు వైసిపి కూడా అంత వచ్చిందన్నారు.వారిలాగా వ్యవహరించకుండా ప్రజలతో సత్సంబంధాలు కలిగి వుండాలని కోరారు.

# విద్యార్థులకు ఇంటాక్ 'రీజినల్' బహుమతులు



కడప పాత కలెక్టరేట్ మేజర్ న్యూస్: వైఎస్సార్ జిల్లాకు చెందిన విద్యార్థులకు భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) రీజినల్ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలో బహుమతులు లభించాయని సంస్థ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తెలిపారు. ఇటీవల ఢిల్లీలోని ఇంటాక్ కేంద్ర కార్యాలయం 'మై మాన్యుమెంట్ సెల్ఫ్' పేరిట హైస్కూలు విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించామన్నారు. దేశ వ్యాప్తంగా వంద నగరాల్లో జరిగిన ఈ పోటీకి 12 వేల మంది హాజరయ్యారని తెలిపారు. కడపలో జరిగిన పోటీలో 110 మంది పాల్గొన్నారని, ఇందులో కడప నగరానికి చెందిన విద్యామందిర్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థిని 8వ తరగతికి చెందిన ఆర్.మహాలక్ష్మి, అదే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బి.దీక్షిత బహుమతులు సాధించారని వివరించారు. అలాగే స్థానిక బాల వికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూలుకు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఎస్.జియోన్ ప్రభృతి కూడా రీజినల్ స్థాయి బహుమతి సాధించినట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో (పాఠశాలలు పునః ప్రారంభించిన తర్వాత) ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశంలో విజేతలకు ఈ బహుమతులు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రీజినల్ స్థాయిలో మన జిల్లాకు మూడు బహుమతులు రావడం పట్ల కన్వీనర్‌తోపాటు ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ ద్వారా కూలీలను ఆదుకోవాలి

### ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక పిలుపు



కలసపాడు మేజర్ న్యూస్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చెందాలంటే కేంద్ర ప్రభుత్వము ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార కూలీలను ఆదుకోవాలి శుక్రవారం కలసపాడులో ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దళితవేదిక జిల్లా అధ్యక్షుడు సి ఓబయ్య,అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు పటిష్టంగా చేయాలని ఉపాధి పనులు చేయకుండానే నిధులను కొల్లగొడుతున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బందిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు గ్రామ పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించాలని పనుల ద్వారా కూలీలకు సరైన కూలి డబ్బులు ఇవ్వాలని అన్నారు. దానివల్ల ఆశించిన మేరకు ఫలితం ఉండటం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టిం చు కోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.కాబట్టి కూలీలకు సరైన విధానంలో చేసిన పనికి కూలి డబ్బులు దక్కే అవకాశాలు కల్పించాల్సిన, బాధ్యత ఉపాధి హామీ పథకం అమలు బాధ్యత అధికారులదే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బి.కోడూరు మండల సీపీఐ కార్యదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చెన్నూరు మేజర్ న్యూస్: కడపలోని 220 కేవీ సబ్ స్టేషన్ నందు మరమ్మతులు చేయవలసిన ఉన్నందున చెన్నూరు, వల్లూరు మండలాల్లోని సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ ప్రసారానికి అంతరాయం కలుగుతుందని విద్యుత్తు ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంటవరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# పుత్తా చైతన్య రెడ్డి గెలవడంతో తిరుమలకు పాదయాత్ర





చెన్నూరు మేజర్ న్యూస్ : మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే కాలి నడకన ఏడుకొండలు ఎక్కి వస్తానని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని చెన్నూరుకు చెందిన టీడీపీ యువ నాయకుడు గుగ్గిళ్ళ చాణుక్య మొక్కు కోవడంతో 4వ తేదీన వచ్చిన ఎన్నికల ఫలితాల్లో మొదటిసారి కమలాపురం శాసనసభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో ఆయన తన మిత్రులతో కలిసి శుక్రవారం ఉదయం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. ముందుగా స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాద యాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తిరుమలకు పాదయాత్ర చేపట్టిన గుగ్గిళ్ళ చాణిక్యకు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం పాదయాత్రకు మద్దతు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి కావడం సంతోషదాయకమన్నారు. చంద్రబాబు, లోకేష్, పుత్తా కుటుంబ సభ్యులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని తిరుమలకు పాద యాత్ర చేపట్టమన్నారు. వెంకన్నను దర్శించుకునేందుకు చెన్నూరు నుండి తిరుమలకు కాలినడకన బయల్దేరి వెళ్లారు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన గ్రంథాలయ ఉచిత వేసవి శిక్షణా తరగతులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె శాఖ గ్రంథాలయంలో మేనెల 5 నుండి జూన్ 7 వరకు కొనసాగిన ఉచిత వేసవి శిక్షణా తరగతులు ఘనంగా ముగిశాయి.శుక్రవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్. మునిరత్నం,విశ్రాంత బ్యాంకు మేనేజర్ తిరుపతి రావు,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.ముని గోపాలకృష్ణ,విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,మరసం ప్రధాన కార్యదర్శి యుగంధర ఆచారి,ప్రముఖ నవల రచయిత టిఎస్ఏ కృష్ణమూర్తి,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి,విశ్రాంత హెచ్.ఎం నాగరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డప్ప, వినోద్ కుమార్,డ్యాన్స్ టీచర్ సరస్వతితో పాటు పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకుంటే జ్ఞానాన్ని గడించవచ్చునని సూచించారు.శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులను విజయవంతంగా నిర్వహించిన గ్రంథాలయ అధికారిణికి స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వై.ఎస్.మునిరత్నం మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను విద్యార్థులు యువతతో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలని,సెల్ ఫోన్లకు దూరంగా పుస్తకాలు చదవడం అలవర్చు కుంటే మంచి భవిష్యత్తుతోపాటు జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చున్నన్నారు.పలువురు వక్తలు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవ దానికి శిక్షణ తరగతులకు రావడం,వివిధ అంశాలపై పరిజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా ప్రతిభావంతులు కాగలరని అభిప్రాయపడ్డారు.చివరగా గ్రంథాలయ అధికారిని ఆర్.వసంత కుమారి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలను ఊర్లకు పంపకుండా శిక్షణ తరగతులకు పంపించి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరూ లైబ్రరీ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం వేసవి శిక్షణ తరగతులలో నేర్చుకున్న వివిధ అంశాలను విద్యార్థులు ప్రదర్శించిన తీరు ఆహుతులను ఆకట్టుకున్నాయి.అనంతరం ముఖ్య అతిథులచే విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మరియు దాతలు,విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి భాస్కర్ రెడ్డి రాజీనామా



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి ఎం.భాస్కర్ రెడ్డి రాజీనామా చేశారు. శుక్రవారం తన రాజీ నామా లేఖను ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.కన్నబాబుకు పంపడం జరిగింది. భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ కొన్ని సంవత్సరాలుగా ఏపీటీడీసీ బోర్డులో సేవలందించడంతో పాటు ఆంధ్రప్రదేశ్ లో టూరిజం అభివృద్ధికి అంకితభావంతో ప్రతిభావంతులైన బృందంతో కలిసి పని చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఇటీవల వెలువడిన ఫలితాలతో వైకాపా ఓడిపోవడంతో తమ బాధ్యతలు నుండి స్వచ్ఛందంగా తప్పుకోవడం జరిగిందన్నారు. ఇకపై పూర్తి సమయం వైఎస్ ఆర్సిపి పార్టీ బలోపేతానికి పనిచేయడానికి అవకాశం ఉంటుందని,ప్రజలకు ఏదేని సమస్య వచ్చిన అండగా ఉంటూ సేవలందిస్తా మన్నారు. తనకు అవకాశం ఇచ్చిన పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి, తనతో కలసి పనిచేసిన అందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు.

### ఐటీఐలో ప్రవేశాలకు 10 వరకు గడువు

కడప మేజర్ న్యూస్: కడప జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలలో ప్రవేశాలు పొందేందుకు ఈనెల 10వ తేదీ తుది గడువు అని ప్రభుత్వ మైనారిటీల ఐటీఐ కళాశాల ప్రధానాచార్యులు ఎం. జ్ఞానకుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు తమ అప్లి కేషన్లను వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ధ్రువీకరణ పత్రాలతో తమ దగ్గర్లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

## 23న వార్షిక సర్వసభ్య సమావేశం



కడప సిటీ మేజర్ న్యూస్: ఈనెల 23వ తేదీన ఉదయం 10.00 గంటలకు కడప నగరంలోని మదర్సా – ఇ – జమియాతుస్ సాలిహత్, అల్మాస్ పేటలో "అమానత్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ క్రెడిట్ థ్రిఫ్ట్ సొసైటీ" వార్షిక సర్వసభ్య సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని ఆ సొసైటీ అధ్యక్షులు యస్ ఇషాక్ అలీ శుక్రవారం తమ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలియజేశారు జూన్ 23వ తేదీ జరుగు సమావేశంలో సభ్యులందరినీ సాదరంగా ఆహ్వానించారు ఈ సమావేశానికి అందరూ తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. ఈ ముఖ్య మైన ఈవెంట్‌లో మీ ఉనికి, భాగస్వామ్యం విలువైనవని చెప్పారు. కావున సభ్యులందరూ హాజరు కావాల్సిందిగా కోరారు

## ఉచిత ప్రవేశాలకు 73 మంది ఎంపిక



కడప మేజర్ న్యూస్: కడప జిల్లాలో కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు రెండో లాటరీ ద్వారా 73 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి అను రాధ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 12 (1) (సి) కింద ఎంపికైన విద్యార్థులకు నేరుగా సమాచారం పంపించామని తెలిపారు. ఆయా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వారిని వెంటనే చేర్చుకోవాలని ఆదేశించారు.

# దరఖాస్తు చేసుకున్నవారికి కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు

## ఏడీసెట్-24 చైర్మన్, కన్వీనర్

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించాల్సి ఉన్న ఏడీసెట్-2024 (ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఏడీసెట్-24 చైర్మన్ ఆచార్య బానోతు ఆంజనేయప్రసాద్, కన్వీనర్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం తెలిపారు. విశ్వవిద్యా లయంలోని బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లో భాగంగా పెయింటింగ్, స్కల్ప్చర్, ఆనిమేషన్, అప్లైడ్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, బి.డిజైన్ (ఇంటీరియర్ డిజైన్) కోర్సుల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 22న నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు తగినంత సమయం ఇచ్చామ న్నారు. అయితే కొన్ని విభాగాల్లో ఆశించిన మేర దరఖాస్తులు రాకపోవడంతో, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో ఏడీసెట్-24ని రద్దు చేసి, డైరెక్ట్ అడ్మిషన్లు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ విషయాన్నిఏపీఉన్నతవిద్యామండలి దృష్టికి తీసుకువెళ్లగా ఏడీసెట్-24 ఎంట్రెన్స్ టెస్ట్ ని రద్దుచేసేందుకు అనుమతిం చారన్నారు. దీంతో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ వారి అర్హత మార్కులు (ఇంటర్మీడియట్/డిప్లొమా), రోస్టర్, మెరిట్ ఆధారంగా నేరుగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రవేశాల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూలును వచ్చేవారంలో విడుదల చేసి పదిరోజుల్లోపు ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. కావున ఏడీసెట్- 24కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు లోనుకావాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసిన ప్రతి అభ్యర్థికి సంబంధిత సమాచారాన్ని ఫోన్ ద్వారా, పత్రికల ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు

# భాష్యం కేశవరెడ్డి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## విద్యార్థి యువజన సంఘాలు



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలో ఆంధ్ర కేసరి రోడ్ లోని ప్రజాసంఘాల కార్యాలయం నందు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ కత్తి ఒబులేసు మాట్లాడుతూ స్థానిక పట్టణంలోని భాష్యం, కేశవరెడ్డి విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు తెరువక ముందే అక్రమ అడ్మిషన్లు చేసుకుంటూ అడ్మిషన్ ఫీజు 4000 వేల నుండి 5000 వేల వరకు వసూలు చేస్తూ స్కూల్స్ తెరువకముందే కోచింగ్ పేర్లతో క్లాసులు నిర్వహిస్తూ అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు .ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల భవనాలు ఏర్పాటు చేసుకొని ఇరుకు గదులలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతు విద్యార్థులకు సరిపడు వాష్ రూమ్స్ కానీ మానశిక ఆనందం కోసం ప్లే గ్రౌండ్స్ లేకుండా నడుపుకుంటూ లక్షల రూపాయలు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు., బోధన క్వాలిఫైడ్ టీచర్స్ కాకుండా అన్ క్వాలిఫైడ్ టీచర్స్ ఏర్పాటు చేసుకొని జీతాలు కూడా మిగిలించుకోవడంలో ముందున్నారని వారు హేళన చేశారు, కాలం చెల్లిన బస్సులు నడుపుతూ లైసెన్స్ లేని డ్రైవర్ లను పెట్టుకొని విద్యార్థులను ప్రమాదాలకు గురి చేస్తున్నారని వారు విమర్శించారు,వచ్చిన ఫీజులతో స్కూల్ డెవలప్మెంట్ కు ఉపయోగించకుండా వచ్చిన ఫీజులతో వారి ఆస్తులను పెంచుకుంటూ విద్యా వ్యవస్థను బిజినెస్ చేసుకుంటున్నారని అన్నారు., తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్న భాష్యం, కేశవరెడ్డి విద్యాసంస్థలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు తెలియజేశారు లేని పక్షంలో లో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారు అని నేను చెప్పిన మాట నేడు నిజమైనది : చంద్రమ్మ



పీలేరు, మేజర్‌న్యూస్ : చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని పీలేరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుస్తారని గత నెల ఆరవ తేదీన నేను చెప్పిన మాట అక్షరాల నిజమైనది పీలేరు నియోజకవర్గం వడ్డేర్ల సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు స్థానిక సీతారామ లక్ష్మణ హనుమంత ఆలయ కమిటీ అధ్యక్షురాలు బి.చంద్రమ్మ శుక్రవారం తెలిపారు. కిషోర్ కుమార్ రెడ్డి గతంలో పీలేరు నియోజకవర్గం సుమారు 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని ఆయనకు తెలియని విధి, గ్రామం గ్రామం అంటూ లేదని ఆయన ఆధ్వర్యంలో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీలేరులో పించా నదిపై ఓవర్ బ్రిడ్జి పీలేరు నడిబడ్డులో ఉన్న రైల్వే లైన్ అండర్ బ్రిడ్జి రైల్వే నిర్మాణం పించా నదిపై ఓవర్ బ్రిడ్జ్ కలికిరి మండలం మహల్ కలకడ మార్గమధ్యంలో ఉన్న నదిపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కలికిరిలో సైనిక్ స్కూల్ జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేశారని పీలేరులో వైసిపి భూ బకాసురులను ఇసుకాసుల ఆట కట్టించి సుమారు 100 ఎకరాల భూములను కాపాడాలని నాలుగు నెలలకు మునుపు మదనపల్లి రోడ్డు వేపులు బయలు వద్ద జరిగిన తెలుగుదేశం పార్టీ నాయకుల కార్యకర్తల అభిమానుల ఎన్నికల ప్రచార సమావేశా సుమారు రెండు లక్షల మంది హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా ఈ సమావేశానికి వచ్చిన చంద్రబాబు జన సమూహాన్ని చూసి ఆశ్చర్యపోయారు. చంద్రబాబు మంత్రివర్గంలో కిషోర్ కుమార్ రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆమె తెలిపారు. చంద్రబాబు నాయుడు వచ్చే ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంఅన్ని రంగాలలో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని వడ్డెర్లు సాంఘిక ఆర్థికంగా విద్యాపరంగా అభివృద్ధి చెందుతారని ఇప్పటికే ఆయన 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్నారని ఈ ఐదు సంవత్సరాలతో కలిపితే 19 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఆయన పాలించిన తర్వాత కూడా జరిగే ఎన్నికలలో చంద్రబాబే ముఖ్యమంత్రి అవుతారని చంద్రమ్మ తెలిపారు.

# నైరుతి రుతుపవనాలు ఆగమనం

## ఈ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలు



రాజుపాళెం, మేజర్ న్యూస్: జిల్లాలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించ డంతో ఈ ప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి రాయలసీమ వ్యాప్తంగా మంచి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు ద్రోణి బల పడడంతో రుతుపవనాలు వల్ల అనుకున్న మేర వర్షాలు కురిసే అవకాశం ఉంది శుక్రవారం మధ్యాహ్నం నుంచి ప్రొద్దుటూరు, రాజుపాళెం ప్రాంతాలలో ఓ మోస్తరు వర్షం కురిసింది లోతట్టు పొలాల్లో అక్క డక్కడ వర్షపు నీరు నిలిచి ఉంది రుతుపవనాలు వల్ల మరో రెండు రోజుల్లో మంచి వర్షాలు పడునున్నాయి ఈ వార్త రైతుల లోగిలిలో సంతోషాన్ని నింపుతోంది పొరుగు రాష్ట్రంలోని కర్ణాటక ప్రాంతంలో కూడా వర్షాలు కురుస్తున్నాయి కడప జిల్లాలోనే కాకుండా పక్కనే ఉన్న నంద్యాల, కర్నూలు జిల్లాలో కూడా మంచి వర్షపాతం నమోదు అవుతోంది దీనివల్ల ఈ ప్రాంతం లోని రిజర్వాయర్లకు వర్షపు నీరు వచ్చే అవకాశం ఉంది అందుకు అనుగు ణంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కుందూ నది కూడా వర్షపు నీటితో ప్రవహిస్తోంది అదునులో వరుణ దేవుడు కరుణిస్తేనే వంటసాగులో రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది ఇప్పటినుంచి నైరుతి రుతుపవనాల వల్ల అడపాదడపాగ వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సీజన్ ముందుకు సాగుతుంది ఏటేటా పకృతి సహకరించక రైతులు కుదేలు అవుతున్నారు ఒక్కో ఏడాది వర్షాలు రాక అధిక వర్షాలు వల్ల సక్రమంగా రైతులకు పంట దిగుబడులు చేతికి రావడం లేదు పెరిగిపోతున్న వ్యవసాయ పెట్టుబడుల వల్ల చేతిలో చిల్లిగవ్వ కూడా మిగలడం లేదని రైతులు వాపోతున్నారు కౌలు రైతుల పరిస్థితి మరి అధ్వానంగామారుతోంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్న రైతాంగానికి పంట సాగు వర్షంతోనే ముడిపడి ఉంది.

# బత్తలాపురం అడవిలో ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం

**పశువుల కాపర్లు గుర్తించి పోలీసులకు సమాచారం చేరావేత ఎస్సై తిప్పే స్వామి అప్రమత్తమై బత్తలాపురం అడవికి వెళ్లి విషం తాగిన ప్రేమ జంటను ఆసుపత్రికి తీసుకువచ్చిన వైనం లిమెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్న ప్రేమజంట**



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని మొలకల చెరువు మండలం, దేవల చెరువుకు చెందిన (25) ఏళ్ళ యువకుడు పురుగు గ్రామానికి చెందిన 17 ఏళ్ల యువతితో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు. ఇంతలో కుటుంబంలో విషయం తెలిసిందనో లేక ఇద్దరి గొడవలో తెలియదు గానీ బత్తలాపురం అడవికి వెళ్లి పురుగుమందు తాగి చెట్లపొదల్లో ఉండగా శుక్రవారం సాయంత్రం పశువుల కాపర్లు గుర్తించారు. వెంటనే మొలకలచెరువు పోలీసులకు సమాచారం ఫోన్ ద్వారా చేరవేయడంతో, ఎస్సై తిప్పేస్వామి అప్రమత్తమై వెంటనే బత్తల పురం అడవిలోని ఘటన స్థలం వద్దకు చేరుకున్నాడు. పురుగుమందు తాగిన ప్రేమ జంటను గుర్తించి ఇద్దరినీ తన పోలీసు వాహనంలో తీసుకుని హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చాడు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు ఇద్దరికీ మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి ఆ ప్రేమ జంట కోలుకుంటు ఉంది. ఘటనపై మొలకలచెరువు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉపాధి హామీలో దోపిడిని అరికట్టాలి

## ఫీల్డ్ అసిస్టెంట్లు పై చర్యలు తీసుకోవాలి

## సిపిఐఎంఎల్ లిబరేషన్ నేత మావులూరి విశ్వనాథ్



రాయచోటి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా ఉపాధిహామీలో జరుగుతున్న విచ్చలవిడి దోపిడిని అరికట్టాలని,ఉపాధి నిధులు దోచుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ ఆఫీసర్ పై. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని. సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు శుక్రవారం సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మాధవరం ఎండ పల్లె గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ల కు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు అసలు పని చేయకుండానే దొంగ బిల్లు లు పెట్టుకుంటూ. ఉపాధిహామీ నిధులు. లక్షలల్లో స్వాహా చేస్తున్నారని ఆరోపించారు అంతే కాకుండా. ఉపాధి కూలీల డబ్బును ఒక్కొక్క రి నుంచి వారానికి. 300 చొప్పున ఇస్తేనే పని కల్పిస్తున్నారన్నారు. ఇవి అన్ని కూడా టెక్నికల్ ఆఫీసర్ ద్వార స్వచ్చందంగా జరుగుతున్నాయన్నారు డబ్బులు ఇవ్వక పోతే ఉపాధి పని నిలిపేస్తున్నారన్నారు ఇప్పుటికైన అధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ ఆఫీసర్ ల పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు లేని పక్షంలో సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు. పి రమణ, సుబ్బమ్మ, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బరా షాహిద్ దర్గాలో షాజహాన్ బాషా ప్రత్యేక ప్రార్థనలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి శాసన సభ్యులుగా ఎం.షాజహాన్ బాషా శుక్రవారం నెల్లూరులోని బరా షాహిద్ దర్గా నందు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనం తరం ఆయన తొలిసారిగా ఇక్కడికి విచ్చేయగా దర్గా పెద్దలు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ నెల్లూరులోని బరా షాహిద్ దర్గాను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ దర్గా దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిందన్నారు.ఆ అల్లా ఆశీస్సులతో దేశంలో,రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తామని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే,నారాయణ విద్యాసంస్థల అధినేత పి.నారాయణ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా టిడిపి,జనసేన,బీజేపీ కూటమికి 164 ఎమ్మెల్యే స్థానాలు,21 ఎంపీ స్థానాలను కట్టబెట్టి అఖండ విజయాన్ని చేకూర్చడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా టీడీపీ నేత శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించిన ప్రహ్లాద రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో విజయ వంతంగా ప్రభుత్వ ఏర్పాటుకు సాధించిన విజయానికి కడప జిల్లాలో ప్రత్యేక ప్రణాళిక తో కృషిచేసిన జిల్లా టిడిపి నేత రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి కృషి మరువలేనిదని తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం సాధించిన సందర్భంగా శుక్రవారం కడప పట్టణంలోని శ్రీనివాసరెడ్డి గారి స్వగృహంలో కలసపాడు మండలం తంబళ్లపల్లె గ్రామ డైనమిక్ లీడర్ చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి శ్రీనివాస రెడ్డి గారిని శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటులో ఎంతో బిజీబిజీగా ఉన్నా కార్యకర్తలకు ఎంతో వెన్నుదన్నుగా ఉండి ప్రేమతో ఆప్యాయతతో కార్యకర్తలను నాయకులుగా చేయడంలో శ్రీనివాసరెడ్డి కృషి మరువలేనిదని ఆయన సహకారం తో బద్వేల్ నియోజకవర్గంలో పార్టీ అభ్యున్నతి కోసం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తామని ప్రహ్లాద రెడ్డి తెలిపారు.

## వైవీయూకు రూ. 3. 49 కోట్ల రూసా నిధులు

కడప మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయానికి రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్షా అభియాన్- 2( రూసా) కింద 52 ప్రాజెక్టులు మంజూరయ్యాయి. వీటికి రూ. 3. 49 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటికే తొలివిడతగా రూ. 1.53 కోట్ల నిధులను విడుదల చేసింది. ఒకేసారి 52 ప్రాజెక్టులు పొందిన విశ్వవిద్యాలయంగా వైవీయూ ఘనత సాధించిందని వీసీ ఆచార్య చింతా సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రూర్కెలా ఎన్ఐటీలో మిట్స్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ పూర్తి



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్)లో మూడవ సంవత్సరము చదువుతున్న ఎల్. సాహితీ, ఎన్.సాయి కుముదిని, జి.తోరణి,పి.పూజితలు నేషనల్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ రూర్కెలాలో 60 రోజుల ఇంటర్న్‌షిప్‌ని విజయవంతంగా పూర్తి చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ విద్యార్థులు “గంగా నదిలో కరిగిన ఆక్సిజన్ అంచనా” అనే పేరుతో రియల్ టైమ్ ప్రాజెక్ట్ లో పనిచేశారన్నారు. వీరికి డాక్టర్ ఎన్.కోమల్ కుమార్ గైడ్‌గా వ్యవహరించారని ఆయన అన్నారు. ఈ రియల్ టైమ్ ప్రాజెక్టును విజయవంతగా పూర్తి చేసిన ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## షేక్ సిద్ధిక్‌ని అభినందించిన నారా లోకేష్



సుండుపల్లి మేజర్ న్యూస్ రాష్ట్ర నిరుద్యోగుల జేఏసీ కన్వీనర్ షేక్ సిద్ధిక్‌ను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా నిరుద్యోగ యువత సమస్యలపై గత వైసిపి ప్రభుత్వంపై పోరాటం చేసి వైసిపిని ఓడించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 24 పార్లమెంటు స్థానాలు, 63 అసెంబ్లీ స్థానాల్లో నిరు ద్యోగ చైతన్య బస్సు యాత్ర పేరుతో యువతను, ప్రజలను చైతన్యం చేసి 40 లక్షల నిరుద్యోగ కుటుంబాల ఓట్లను కూటమికి వేసేలా టీడీపీ పార్టీ నీ అధికారంలోకి రావడానికి కృషిన విధానాన్ని మెచ్చుకున్నారు. నిరుద్యోగులకు తమ ప్రభుత్వంలో తప్పక న్యాయం చేకూరుస్తామని వారు తెలిపారని షేక్ సిద్దిక్ తెలిపారు.

## గ్రంథాలయం విజ్ఞానానికి ఖని

### సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ వెల్లడి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గ్రంథాలయాలు విజ్ఞాన ఖని అని విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యత ను తెలియజేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్య తెలియజేశారు వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఎక్కువగా మొబైల్ ఫోన్‌లకు అడాప్టయ్యే విధంగా నడుచుకుంటున్నారని అలాంటి వాటికి దూరంగా పెడుతూ వాళ్లతో స్నేహపూర్వకంగా మెలిగి వారిని గ్రంథాలయాలు లాంటి దేవాలయాల ప్రాంతానికి తీసుకువెళ్తే వారికి విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు చిట్వేలి లో విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని అభివృద్ధి పరచడానికి పిల్లలలో వ్యాసరొచ్చిన పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానోత్సవం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు శ్రీనివాసులు మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడు మోచర్ల జనార్ధన్ అంగన్వాడీ టీచర్ సుధామణి ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఆర్ఐ లోకేష్ కొణిదెల



మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను టిడిపి ఎన్ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల శుక్రవారం ఉండవల్లిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఏపీ సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో అటు టిడిపితో అధిక స్థానాల్లో గెలుపొందడం, ఇటు నారా లోకేష్ 91 వేలు పైచిలుకు మెజారిటీ తో విజయం సాధించడంతో లోకేష్ కొణిదెల పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ కొణిదెల మాట్లాడుతూ ఏపీ ప్రజలు గొప్ప తీర్పునిచ్చారని,వైకాపా ప్రభుత్వంపై వ్యతిరేకతను ఓటు రూపంలో తెలియజేశారన్నారు.దీంతో కూటమి 164 శాసనసభ, 21 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోగా,వైకాపా 11 శాసన సభ, 4 ఎంపీ స్థానాలకే పరిమితమై ఘోరపరాజయం మూటగట్టుకుందన్నారు. నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నవీన్, నిరంజన్ నాని, రాజేష్, వంశీ శ్రీ నరసింహ, మహేష్, సాయి జస్వంత్, గగన్ పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణాలను పరిశీలించిన ఎన్ఎంసి కమిటీ



మదనపల్లె క్రైం మేజర్ న్యూస్ : మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఎన్ఎంసి కమిటీ శుక్రవారం పరిశీలించారు. కమిటీ సభ్యులు డాక్టర్ ఎఎస్. కిరీటీ, డాక్టర్ రమాదేవిలు కళాశాల ప్రిన్సిపాల్ జమున, మెడికల్ సూపరింటెండెంట్ ఎంఎస్.రాజులతో కలిసి అన్ని వార్డులు, ల్యాబ్, ఫార్మసీతో పాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిఎంఈ ఆదేశాల మేరకు ఫ్రీ ఎన్ఎంసి ఇన్స్పెక్షన్ చేయటం జరిగిందన్నారు. త్వరలో ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం రానుండటతో ముందు జాగ్రత్తగా నిర్మాణ పనులను పరిశీలించి లోటుపాటులను గుర్తించటం జరిగిందన్నారు. ఇంకా చేయాల్సిన పనులకు సంబంధించి అధికారులకు సలహాలు, సూచనలు ఇవ్వటంతో పాటు, డిఎంఈ అధికారులకు పూర్తి నివేదిక అందజేస్తామన్నారు. వారి వెంట వైస్ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ డాక్టర్ బాబు, అధ్యాపకులు, వైద్యులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డుపై ప్రమాదాలకు కారణమైన గుంతను పూడ్చిన రక్షక భటుడు



ఓబులవారిపల్లె జూన్ 7 మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి మండల పరిధిలో సిఓ కొమ్మపల్లి సమీపంలో కడప చెన్నై హైవే పై ద్విచక్ర వాహన దారులకు ప్రమాదాలకు కారణంగా ఉన్న చిన్నపాటి ప్రమాదాలను అరికట్టేందుకు తాత్కాలికంగా రోడ్డు ప్రక్కన ఉన్న మట్టిని తవ్వి గోనిపట్టల సహాయంతో తీసుకువచ్చి ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కార్తీక్ గుంతను పూడ్చి చట్టాన్ని పరిరక్షించడమే కాదు ప్రయాణికుల సంరక్షణ కూడా బాధ్యత వహిస్తున్నామన్న సంకేతాన్ని తెలిపారు బైకులు పై నుండి ద్విచక్ర వాహనదారులు మహిళలు స్కూటీలు బైకుల మీద నుండి పడ్డ సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఎటువంటి ప్రమాదాలను జరగకుండా ప్రయాణికుల సంరక్షణ కోసం తన వంతు బాధ్యత వహించి తాత్కాలికంగా మట్టి వేసి గుంతలను పూడ్చడం జరిగిందని కానిస్టేబుల్ కార్తీక్ తెలిపారు.

సూర్య
08 శనివారం, జూన్ 2024

# ఎవరు అధైర్య పడొద్దు అండగా ఉంటాం

## గెలుపు ఓటములు సర్వసాధారణం

## ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ మేము మా ప్రాణాలను సైతం లెక్క చేయక మీకు తోడుగా ఉంటామని, నియోజకవర్గంలోని కార్యకర్తలకు నాయకులకు అనుక్షణం అండగా ఉంటామని ఎవరూ అధైర్య పడద్దని ఆయన తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వసాధారణం అని అన్నారు. ప్రతి ఒక్కరూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడవాల్సిన తరుణమిదిన్నారు. నియోజకవర్గంలో పార్టీకి ఓట్లు వేసి ఎమ్మెల్యే సుధ ని గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కూటమి నాయకులు అధికారం చేపట్టిన వారు రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకెళ్లాలని లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.బద్వేలు నియోజకవర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరిగిన ఎమ్మెల్సీగా నేను, నా కుమారుడు ఆదిత్య, ఎమ్మెల్యే సుధ, రమణారెడ్డి లు పూర్తిస్థాయిలో అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

# నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు శుభాకాంక్షలు

## ఏపిఎన్జీజివో నాయకులు



కడప అర్బన్, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్తులు ఘనవిజయం సాధించినందులకు, నూతన ముఖ్యమంత్రి కాబోతున్న నారా చంద్రబాబు నాయుడుకు వైస్సార్ కడప జిల్లా ఏపియన్‌జిజివో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర సహా అధ్యక్షులు వి దస్తగిరి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ జిల్లా కార్యవర్గం శుభా కాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షలు బి శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వంకు తమ ఉద్యోగులందరూ అన్ని విధాలా పూర్తి సహాయ సహాకారం అందించి ప్రభుత్వంకు మంచి పేరు తేవడానికి కృషిచేస్తామని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు కే వి శివారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి ఎచ్ పురుషోత్తం నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర యన్ జి జి వో నాయకులు ప్రభుత్వ పథకాలను విజయవంతం చేస్తామని చెప్పారు. ఉద్యోగులకు రావలసిన డిమాండ్స్ ప్రతి నెల 1వతేదీన జీతాలు, సిపియస్ రద్దు, డిఏ అరియర్స్ , సరెండర్ లీవ్స్, 12 పిఆర్‌సి అములు వంటి ప్రధాన డిమాండ్స్ నూతన ప్రభుత్వం ఇస్తుందని ఆశిస్తున్నా మని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు టి. తిమ్మారెడ్డి, నిత్య పూజాయ్య,టి శ్రీనివాసులు బ్రాహ్మందరెడ్డి, రాజశేఖర్, బాలపుల్లయ్య, పోలిరెడ్డి, సిటీ నాయకులు సైలెశ్వేర్ రెడ్డి, నాగార్జున, పద్మనాబం, నల్గొతర్గతి సంఘము జిల్లా అధ్యక్షులు కాటమయ్య ఎన్జీవో నాయకులు, పాల్గొన్నారు.

# కంప చెట్లను తొలగించండి



పెండ్లిమర్రి,మేజర్ న్యూస్: మండలంలోని శవాస్కాన్ పల్లె గ్రామం నుండి కాశి నాయన ఆశ్రమం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు దట్టంగా పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో నిత్యం ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు, ఎద్దుల బండ్లు తిరుగుతుంటాయి. కంపచెట్ల మూలంగా ఆ దారిలో తాము ప్రయాణించలేకపోతున్నా మని పలువురు రైతులు వాపోయారు. అధికారులు స్పందించి కంప చెట్లను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

# సమాజసేవలో అలుపెరగని శ్రామికుడు రేగడి ప్రసాద్ కుమార్

## ఆయన పుట్టిన రోజు సందర్భంగా కొనియాడిన ప్రముఖులు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : సమాజ సేవలో అలుపెరుగని శ్రామికుడు రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ అని పలువురు ప్రముఖులు కొనియాడారు. శుక్రవారం రాయల్ యూత్ సొసైటీ కార్యాలయంలో రేగడి ప్రసాద్ కుమార్ రాయల్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పూలమాలలు వేసి,పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిటి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ వై.ఎస్.మునిరత్నమయ్య మాట్లాడుతూ ప్రజా నాయకుడుగా, ప్రజాప్రతినిధిగా ప్రజలకు మరింత సేవ చేయాలని అభిమానులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు.పేదలకు సేవ చేయడం ద్వారానే సంతృప్తి అని నమ్మి సామాజిక బాధ్యతగా తనవంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాయల్ యూత్ సొసైటీ సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాల ద్వారా అందరివాడుగా గుర్తింపు తెచ్చుకున్న రేగడి ప్రసాద్ కుమార్ చిరకాలం తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.అనంతరం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ చిన్న వయసులోనే పేదలకు సేవ చేయడానికి రేగడి ప్రసాద్ కుమార్ ముందుకు వచ్చారని కొనియాడారు. ప్రజలకు చేస్తున్న సేవాకార్యక్రమాలను వివరించారు.సామాజిక బాధ్యతగా పేదలకు సేవ చేయడం,అన్నదాన కార్యక్రమాలు,రక్తదానం చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.భగవంతుడి ఆశీస్సులతో ఆయన భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చివరగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతిఒక్కరికి పేరు, పేరునా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ మీ అందరి ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ సొసైటీ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ మెస్,కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి : పిడియస్‌యు



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ విద్యార్థుల సమస్యలను నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడియస్ యు) నాయకులు ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు ఇస్తున్న కాస్మోటిక్, మెస్ చార్జీలను పెంచాలని అదే విధంగా 9 నెలలు నుండి పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, ఖాళీగా ఉన్న వార్డెన్,వాచ్ మెన్,కమాటి,వంట మనిషి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వసతి గృహ అధికారులు విద్యార్థులకు మెనూ ప్రకారం పెట్టాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు వినతి పత్రం ఇచ్చిన వారిలో పిడియస్ యు అన్నమయ్య జిల్లా నాయకుడు స్వరూప్ తేజ,పిడియస్‌యు నగరనాయకులు విగ్నేష్, చాంద్ భాషాలు ఉన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వేసవి శిబిరం



వేంపల్లె, మేజర్‌న్యూస్: వేసవి విజ్ఞాన గ్రంథాలయ శిబిరం ముగిసినట్లు వేంపల్లె శాఖ గ్రంథాలయ అధికారిణి వనజకుమారి అన్నారు. గత నెల మే 15 నుంచి జూన్ 7వ తేదీ వరకు వేంపల్లె గ్రంథాలయంలో వేసవి శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. వేసవి కాలంలో విద్యార్థులు టీవీలు, సెల్ ఫోన్లు చూడకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేస్తే మంచి జ్ఞానాన్ని పొందవచ్చని, వివిధ రకాల కాంపిటీషన్ పరీక్షలకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వేసవి శిబిరాల్లో భాగంగా విద్యార్థులకు పుస్తక సమీక్ష, పుస్తక పఠనం, వకృత్వ పోటీలు, చిత్రలేఖన పోటీలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ ఈవో వెంకటసుబ్బారెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగులు ధర్మారెడ్డి, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపులు పిల్లలకు భవిష్యత్తు నిర్మాణానికి ఎంతో ఉపయోగపడాయి : జేవివి




యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : పట్టణంలోని శాఖా గ్రంథాలయం నందు గత 20 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి వినోద కార్యక్రమాలు శుక్రవారం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న పాల్గొని, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు నందు పిల్లలకు వినోదాత్మకమైన విజ్ఞానం కలిగించే కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలకు ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలని, వాటిని ఏ విధంగా సాధించుకోగలము అన్న వాటివల్ల భవిష్యత్తు నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ సమ్మర్ క్యాంపు నందు జరిగిన వివిధ కార్యక్రమాలలో భాగంగా వకృత్వము, చిత్రలేఖనం, ఆట,పాట, మాట, నీతి కథలు, అలాగే వ్యాసరచనలు, కొన్ని కార్యక్రమాలలో పిల్లలు చాలా చక్కగా పాల్గొని కనబడుచారన్నారు. గ్రంథాలయ అధికారులు ఉమాదేవి మాట్లాడుతూ వేసవి వినోద కార్యక్రమాలు పిల్లల మనోవికాసానికి ఆలోచన శక్తిని తెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. వివిధ ఆటలు పాటలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జె వి వి నాయకులు కెవి సుబ్బయ్య, రాంప్రసాద్ రెడ్డి, శశికళ, కిరణ్మయి రోహిత్, హాసిని, వెంకట్,దావని,లావణ్య, రతిక, తదితరులు బహుమతులు గెలుచుకున్నారు.

# ఘనంగా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్రమోహన్ పుట్టినరోజు వేడుకలు



ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్: రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి అనుమలగుండం చంద్ర మోహన్ పుట్టినరోజు సందర్భంగా మంగంపేట యూత్ ఆధ్వర్యంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు మంగంపేట సచివాలయం వద్ద కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకునికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లావులూరీ చరణ్ సునీల్ మంగంపేట యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం

## డీఆర్పీలు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివ ప్రకాష్ రెడ్డి




రాయచోటి, మేజర్ న్యూస్: ప్రాథమిక విద్యలో పునాది అభ్యసనానికి ఎంతో ప్రాధాన్యం ఉందని, తెలుగు, గణితంలో పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి డైట్ కళాశాలలో గురువారం, శుక్రవారం జరిగిన రెండు రోజులు డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ (డి.ఆర్.పి)లకు శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా గతేడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి(అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం లో పునాది) 60 రోజుల సర్టిఫికేట్ కోర్సులో భాగంగా డీఆర్పీలకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. తిరిగి జిల్లాలోఎంపిక కాబడిన 90 మంది డీఆర్పీలకు రెండు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన శిక్షణ పొందిన డీఆర్పీలు తిరిగి మండల స్థాయిలో రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించిన తేదీల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి రోజు స్టేట్ అబ్జర్వర్ గా గిరిబాబు యాదవ్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది.కీ రిసోర్స్ పర్సన్స్ (కే.ఆర్.పి)లుగా ఉపేంద్ర కుమార్, శ్యామల దేవి, మరియు డైట్ లెక్చరర్ రెడ్డయ్య వ్యవహరించారు. శిక్షణ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి రెండు రోజుల నుంచి అక్కడే ఉండి అన్ని వసతులు కల్పించారు. మండల విద్యాశాఖ అధికారులు పి.నాగరాజు మరియు ఆంజనేయులు కోర్స్ ఇన్చార్జిగా వ్యవహరించారు. డైట్ లెక్చరర్లు శివ భాస్కర్, పిఎస్ఎండి అసదుల్లా మరియు నాగరాజు పాల్గొన్నారు. సమగ్ర శిక్ష అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి.సమీవుల్లా ఖాన్ పాల్గొన్నారు ఇది 60 రోజుల జ్ఞాన ప్రకాష్ సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించింది.90 మంది డి.ఆర్.పి లకు గాను 82 మంది మాత్రమే హాజరయ్యారు.

# జోరుగా ఉపాధి హామీ పనులు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో తనివి తీరా వర్షాలు కురవడంతో వడి వడిగా ఉపాధిహామీ పనులు ఊపందుకుంటున్నాయి. గత మూడు రోజులుగా తంబళ్లపల్లె మండలంలో ఏపీ డి మధుబాబు ఆదేశాల మేరకు ఏపిఓ అంజనప్ప సూచనలతో ఉపాధి హామీ ఇంజనీర్ రామన్న మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు ద్వారా మండలంలోని 21 పంచాయతీలలో ఉపాధి పనులు జరగడానికి క్షేత్ర సహాయకుల ద్వారా కూలీలకు పని కల్పిస్తున్నారు. ఉపాధి హామీ పనులలో భాగంగా నీటి నిలువ కోసం ట్రెంచీలు, ఫారం పాండ్స్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం తంబళ్లపల్లె అటవీ శివార్లలో ఉపాధి హామీ పనులను సంబంధిత అధికారులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పనులు ఇదే రీతిలో జరగడానికి టెక్నికల్ అసిస్టెంట్లు కృషి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా విరివిగా మొక్కల పెంపకం సైతం చేపట్టి సంరక్షణ పై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తామన్నారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ శంకర, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానానికి రూ 1,00,166 విరాళం



చక్రాయపేట మేజర్న్యూస్: శ్రీ గండి వీరాంజనేయ స్వామివారి దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రాజంపేట మండలం పెద్దూరు ఆకేపాడు గ్రామానికి చెందిన టంగుటూరు నరసారెడ్డి కుటుంబ సభ్యులు 1,00,116 రూపాయలు విరాళం అందజేశారు.వీరికి ప్రత్యేక దర్శనం చేయించారు అనంతరం తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయం అభివృద్ధికి నిత్య అన్నదానానికి భక్తులు ముందుకు రావాలని కోరారు

# గుంతల మయమైన రోడ్డుతో ప్రయాణికుల ఇక్కట్లు



తొండూరు. మేజర్న్యూస్: పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలంలోని ఇనగలూరు నుంచి టి తుమ్మలపల్లికి పోయే దారి మధ్యలో ఉన్న గుంతలో గత రాత్రి కురిసిన వర్షానికి వర్షపు నీరు చేరిపోయింది. దీంతో ఇటువైపు నుంచి అటువైపు వెళ్లే వాహనదారులకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు మధ్యలో ఉన్న గుంత ఎంత లోతు ఉందో తెలియక కొత్తగా ఆ దారిన వెళ్లే ప్రజలు వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉండవలసిన కాలువలు లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్డుకు ఉన్న గుంతలో చేరుతుంది. దీనివల్ల ప్రయాణికులు ప్రమాదాలకు గురై అవకాశం ఉందని వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులతో పాటు అటువైపు వెళ్లే ప్రజలు కోరుతున్నారు.

# చారిత్రాత్మక విజయానికి నాంది పలికిన కూటమి నేతలు

### విజయోత్సవ సభలో కువైట్ జనసేన మీడియా కన్వీనర్ మర్రిరెడ్డి రాయల్



ఓబులవారిపల్లి, మేజర్న్యూస్ : కువైట్ దేశంలో ఫర్వానియ ద్వైహీ ప్యాలస్ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన ఎన్నారై టిడిపి జనసేన పార్టీల సంయుక్త విజయోత్సవ వేడుకలలో జనసేన పార్టీ మీడియా కోఆర్డినేటర్ మర్రి రెడ్డి రాయల్ పాల్గొనడం జరిగింది. వివరాల్లోకెళితే ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు కుదరవల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన గల్ఫ్ జాతీయ కన్వీనర్లు శ్రీకాంత్ రామ చంద్రనాయక్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా కోఆర్డినేటర్ మర్రిరెడ్డి రాయల్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఇరవై ఒక్క అసెంబ్లీ సీట్లు గాను 21 గెలచడం అలాగే రెండు ఎంపీ సీట్లు గెలవడం చారిత్రక విజయం నమోదు చేసిన విషయం తెలిసిందేనన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క సీటు గెలిచి రెండు చోట్ల ఓడిపోయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈరోజు ఎన్డీఏ కూటమి ఆంధ్రప్రదేశ్లో బలంగా నిలవడానికి ఒక నిర్దేశకుడుగా మారి ఈరోజు అవినీతి కోటలు బద్దలు చేసి ఒక మహిసాసురుడుని అథఃపాతాలానికి తొక్కడం మనం చూశామన్నారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలో 20 సంవత్సరాల చరిత్రను తిరగరాసిన జనసేన పార్టీ ఎమ్మెల్యే అరవ శ్రీధర్కు, ఆయన గెలుపుకు కృషి చేసిన తెదేపా ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి కి అలాగే జనసేన పార్టీ, తెదేపా పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# కొత్త ప్రభుత్వం ఏర్పడగానే సెంట్రల్ బోలేవార్డ్ పై విచారణ

### టీడీపీ నాయకులు పనీల్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మించామని చెప్పుకుంటున్న సెంట్రల్ బోలేవార్డు పనులపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని టీడీపి అధికార ప్రతినిధి పనీల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని సెంట్రల్ బోలేవార్డుపై ఖర్చు చేశారని అయితే ప్రస్తుతం ఆ సెంట్రల్ బోలేవార్డు తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు ఇంజనీరింగ్ వ్యవస్థతో పని లేకుండా వాళ్ల వద్ద ఉన్న మేస్త్రీలతో పని చేయించడం వల్ల సరైన లెవెలింగ్ లేక వర్షపు నీరు ఎక్కడ పడితే అక్కడ నిలుస్తోందని, దీనివల్ల వాహనదారులతో పాటు వ్యాపారస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పులివెందులలో ఉండే ఉన్నత స్థాయి అధికారులు, పులివెందుల లోని మున్సిపాలిటీ నాయకులు సెంట్రల్ బోలేవార్డు కాంట్రాక్టర్ తో కమిషన్ల కోసం కుమ్మక్కై ప్రజాధనంతో కేవలం వారి జేబులు మాత్రమే నింపుకున్నారే తప్ప పనులు నాణ్యత తో ఎక్కడ కూడా చేయలేదని ఆయన పేర్కొన్నారు. వర్షపు నీరు నిలుస్తోందన్న సాకుతోనే కోట్ల రూపాయలు ప్రధాన రహదారిపై ఖర్చు చేశారని అయితే మళ్లీ ప్రస్తుతం నీరు నిలుస్తోందని దీన్ని బట్టి చూస్తే ఆ పనులను తమ జేబులు నింపుకునేందుకు మాత్రమే చేశారని ఆయన అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతూనే సెంట్రల్ బోలేవార్డు పై ఉన్నతాధికారులతో విచారణ జరిపించి తీరుతామని ఆయన అన్నారు.

# రూ.8.52,720 లక్షల కర్ణాటక మద్యం ధ్వంసం : సీఐ రమేష్ రెడ్డి




మదనపల్లె క్రైమ్, మేజర్న్యూస్ : కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న రూ.8.52,720 లక్షల అక్రమ మద్యాన్ని శుక్రవారం ధ్వంసం చేసినట్లు మదనపల్లె ఎస్ ఈ బి సిఐ రమేష్ రెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లా, డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో రాయచోటి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో మదనపల్లె ఎస్ఈబి పోలీస్ స్టేషన్లో పట్టుబడ్డ 79 కేసుల్లోని 1849 లీటర్ల కర్ణాటక మద్యం ప్యాకెట్లు, బాటిల్లను స్థానిక చిప్పిలి వద్ద మైదానంలో ట్రాక్టర్తో తొక్కించి ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు.